బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న గంగుల కమలాకర్. చిత్రంలో శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్, సుధీర్‌రెడ్డి, కేపీ వివేకానంద, లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, శంభీపూర్ రాజు

తెలంగాణను ఎండబెట్టి..ఆంధ్రాకు నీళ్లు

- ఇదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర
- అందుకే కేసీఆర్‌కు నోటీసులు
- యావత్ తెలంగాణకు ఇచ్చినట్టే
- మాజీ మంత్రి గంగుల ఆగ్రహం
- రేవంత్‌వి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్: వీ శ్రీనివాగౌడ్
- పాలన చేతకాక, ఏమీ చేయలేక నోటీసులు: సత్యవతి రాథోడ్
- కేసీఆర్‌పై పగబట్టడం మానుకో: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణను ఎండబెట్టి.. ఆంధ్రాకు నీళ్ల ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర అని, అందులో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇస్తున్నారని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో 2014 కంటే ముందున్న సమైక్య పాలన నాటి రోజులను తిరిగి తీసుకొచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన తెలంగాణభవన్‌లో మాజీ మంత్రులు శ్రీనివాసగౌడ్, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తెచ్చిన వాళ్లం.. ఇలాంటి నోటీసులకు భయపడేది లేదని గంగుల స్పష్టంచేశారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా నోటీసులు ఇవ్వడంతో తెలంగాణ సమాజం ఉలిక్కిపడిందని, ఇది యావత్ తెలంగాణ సమాజానికి ఇచ్చిన నోటీసులు అని పేర్కొన్నారు. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని స్పష్టంచేశారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ బరాజ్ మాత్రమే కాదని, అది అనేక పంపులు, బరాజ్‌లు, రిజర్వాయర్లు, కాలువలు, టన్నెళ్ల సమాహారమని వివరించారు. మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగితే.. ఆ ప్రాజెక్టు మొత్తం విఫలమైనట్టేనా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు గత ఏడాది మార్చి 13న జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని, రిపోర్టు ఇవ్వడానికి వంద రోజుల గడువు విధించారని, ఆ తరువాత గడువులు పొడిగించారని చెప్పారు. విచారణ పూర్తయిందని, ఇక ఎవరినీ విచారించబోమని, 31లోగా నివేదిక ఇస్తామని చెప్పిన కమిషన్.. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి మేరకు కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చిందని ఆరోపించారు. ఈ నోటీసులు పూర్తిగా రాజకీయ దురుద్దేశం, కక్షతో కూడుకున్నవని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక చిన్న సమస్య మాత్రమే వచ్చిందని, దానిని రిపేర్ చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. మేడిగడ్డకు మరమ్మతు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైనే విచారణ కమిషన్‌ను వేయాలని డిమాండ్ చేశారు. చార్మినార్ వద్ద గుల్జార్‌హౌస్‌లో అంతపెద్ద ప్రమాదం జరిగితే.. దానిని దారి మళ్లించడానికే ఇలాంటి చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల దందాను దారి మళ్లించడానికే ఈ నోటీసుల బాగోతమని విమర్శించారు. నోటీసులకు స్పందించడానికి ఇంకా గడువు ఉన్నదని, అందరితో చర్చించి విచారణకు హాజరు కావాలా? వద్దా? అనే దానిపై పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

అమ్మలక్కల ఉసురు తప్పదు: సత్యవతి

పరిపాలనలో విఫలమై, పతనం అంచున ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ చేతకాక కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. కాళేశ్వరం ఒక సఫల ప్రాజెక్టు అని ఆమె అభివర్ణించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో ఎంత సాగయ్యిందో, తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత సాగైందో లెక్కలు చూసుకోవాలని సవాల్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది పగటి కల అని, కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి సంతృప్తి చెందుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ కుటుంబంపై రేవంత్ కక్ష కట్టారని ఆగ్రహించారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు కేసీఆర్ బెదిరే ప్రసక్తే ఉండదని, ప్రజాక్షేత్రంలో రేవంత్ ఆగడాలను ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా అందాల పోటీలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి రాష్ట్రంలోని అమ్మలక్కల ఉసురు తాకుతుందని పేర్కొన్నారు.

అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్: శ్రీనివాసగౌడ్

సీఎం రేవంత్‌రెడ్డివి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణకు గోదావరి నీళ్లు దక్కకుండా చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్‌ను లేకుండా చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి నీళ్లను తరలించవచ్చనే కుట్ర కోణం దాగి ఉన్నదని ఆరోపించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ కూలినా, ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోయినా, సుంకిశాల, పెద్దవాగు ప్రమాదం జరిగినా.. వాటిపై విచారణ కమిషన్ వేయకుండా, కేసీఆర్‌కు ఎందుకు నోటీసులు ఇస్తున్నారని నిలదీశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్ రాష్ట్రాన్ని మించినందుకా? రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తు రైతులకు ఇచ్చినందుకా? కేసీఆర్‌కు ఎందుకు నోటీసులు ఇచ్చారో తెలుపాలని కాంగ్రెస్ సర్కారు వైఖరిని తూర్పారబట్టారు. ఆ నోటీసులు కేసీఆర్‌కు మాత్రమే ఇచ్చినవి కాదని, ప్రతి తెలంగాణ రైతుకు ఇచ్చినట్టేనని పేర్కొన్నారు.

కేసీఆర్‌పై పగబట్టడం మానుకో: సుధీర్‌రెడ్డి

కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి పగ పట్టారని, దానిని మానుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు 70 లక్షల మంది రైతులకు ఇచ్చినట్టేనని చెప్పారు. సముద్రంలో కలిసే గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే.. అది కూలిపోయిందంటూ రేవంత్‌రెడ్డి దివాలాకోరు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో బీఆర్‌ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

కమీషన్ల దృష్టి మళ్లింపునకే కమిషన్

ఇది ప్రజాపాలన కాదు.. పర్సంటేజీల పాలన • ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి బాధ్యులెవరు?

- కమీషన్ల కక్కుర్తి వల్లే ఎస్‌ఎల్‌బీసీ కుప్పకూలింది
- అందులోంచి కనీసం శవాలను కూడా తీయలేదు
- ఘటనకు బాధ్యులపై చర్యలెందుకు తీసుకోలేదు?
- ఇవన్నీ కప్పిపుచ్చుకొనేందుకు నోటీసుల డ్రామాలు
- మీరు ఎన్ని నాటకాలాడినా న్యాయమే గెలుస్తుంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లగొండలో మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు

> చిన్న చిన్న కాంట్రాక్టర్లు సైతం ఏకంగా సచివాలయంలో ధర్నాకు దిగి మీ కమీషన్ల వ్యవహారాన్ని బట్టబయలు చేసిండ్రు. చివరికి మీ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం కమీషన్లు లేనిది, పైసలు లేనిది ఈ ప్రభుత్వంలో పనులు కావని బహిరంగంగానే చెప్తున్నరు. మీ కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కాళేశ్వరం కమిషన్ పేరిట డ్రామాలాడుతున్నరు.
> -కేటీఆర్

నల్లగొండ ప్రతినిధి, మే 21(నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం తమ కమీషన్ల, దందాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే విచారణ కమిషన్లు, నోటీసులు అంటూ డ్రామాలాడుతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాపాలన అంటూనే పర్సంటేజీల పాలనగా మార్చేశారని దుయ్యబట్టారు. స్వయంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, చివరికి రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు సైతం ప్రభుత్వ పెద్దల 20 శాతం, 30 శాతం కమీషన్ల గురించి నిజాలు బయటపెడుతున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలడానికి ప్రభుత్వ పెద్దల కమీషన్ల కక్కుర్తే కారణమని విమర్శించారు. ఇలాంటివన్నీ కప్పిపుచ్చుకొనేందుకే కమిషన్ల పేరిట నాటకాలు ఆడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని డ్రామాలాడినా అవన్నీ దూది పింజల్లా తేలిపోవడం ఖాయమని చెప్పారు. నల్లగొండలో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు, బీఆర్‌ఎస్వీ మాజీ నాయకుడు జిల్లా శంకర్ వివాహానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులను ఆశీర్వదించారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పెద్దలు ప్రతి పనిలో వసూలు చేస్తున్న కమీషన్ల మీద రాష్ట్రం మొత్తం గగ్గోలు పెడుతున్నదని విమర్శించారు. చిన్న చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లు సైతం ఏకంగా సచివాలయంలో ధర్నాకు దిగి 20 శాతం, 30 శాతం కమీషన్ల వ్యవహారాన్ని బట్టబయలు చేశారని గుర్తుచేశారు. చివరికి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం కమీషన్లు లేనిది, పైసలు లేనిది ఈ ప్రభుత్వంలో పనులు కావడం లేదని బహిరంగంగానే చెప్తుండటం పట్ల సిగ్గుపడాలని నిప్పులు చెరిగారు.

బాధ్యులపై చర్యలేవి?

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కూలి పోయి కార్మికులు ప్రాణాలు కోల్పోతే ఇప్పటికీ బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నల్లగొండ రైతుల తరపున, ప్రజల తరపున రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. 'మీ కమీషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోతే అందులో చిక్కుకుపోయిన వారి శవాలను కూడా తీయలేకయింద్రు. కనీసం ఆ పనుల్లో ఏం జరిగిందో ప్రజలకు చెప్పే పరిస్థితి కూడా లేదు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటి వరకు అందుకు కారణమైన సంస్థపై విచారణ లేదు. చర్యలు లేవు' అని ఫైర్ అయ్యారు.

కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపే కుట్రలు

కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపే ప్రచారం చేస్తూ కుట్రలకు తెరలేపాయని, ప్రజలకు వాస్తవాలు తెలుసునని, దేశంలోని చట్టాల మీద, న్యాయవ్యవస్థ మీద తమకు సంపూర్ణ నమ్మకం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 'మీరు ఎన్ని నోటీసులిచ్చినా, డ్రామాలు చేసినా ముమ్మాటికీ న్యాయం, ధర్మం గెలుస్తాయి. తెలంగాణకు మేలు చేసిన వారిని ఆ దేవుడే కాపాడుతాడు' అని స్పష్టం చేశారు. .'మీరు త్రీడీ మంత్రంగా భావిస్తున్న డిసెప్షన్, డిస్ట్రెక్షన్, డిస్ట్రాక్షన్ అనే మీ ఆలోచనలు ఎక్కువ రోజులు నడువవు. కమిటీల పేరిట, కమీషన్ల పేరిట కాలయాపన చేస్తూ ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తూ 420 హామీల అమలును పట్టించుకోవడం లేదు. ఇచ్చిన ప్రతి అడ్డగోలు హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు తిరగబడి స్కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కేటీఆర్ వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు ఒంటెద్దు నర్సింహారెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రెండేండ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు

కేటీఆర్‌కు మొర పెట్టుకున్న ఎంబీబీఎస్ విద్యార్థిని

నల్లగొండ ప్రతినిధి, మే 21(నమస్తే తెలంగాణ) : రెండేండ్ల నుంచి ఎంబీబీఎస్ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలేదని ఓ వైద్య విద్యార్థిని.. కేటీఆర్‌తో మొర పెట్టుకున్నది. బుధవారం నల్లగొండలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ వివాహానికి కేటీఆర్ హాజరయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎంబీబీఎస్ విద్యార్థిని మేకల వర్షిణి కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. నల్లగొండకు చెందిన వర్షిణి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. తన అక్క మేకల కౌశికి కూడా ఈ ఏడాది నార్కట్‌పల్లి కామినేని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌తోపాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్నది. ఎస్సీ విభాగానికి చెందిన మెడికల్ విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఏడాదికి రూ.60వేల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వమే నేరుగా కాలేజీలకు చెల్లించాల్సి ఉన్నది. గత రెండేండ్లకు సంబంధించిన రీయింబర్స్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదు. ఇటీవల ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న కౌశికి తన సర్టిఫికెట్లు తీసుకుందామని కాలేజీకి వెళ్తే ఫీజు పెండింగ్ ఉంది. అది క్లియర్ చేస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికిప్పుడు ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే స్థోమత లేని కౌశికి కుటుంబసభ్యులు కేటీఆర్‌కు తమ పరిస్థితిని వివరించారు. కేటీఆర్ స్పందిస్తూ... రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2025-26 NOTICE FOR PRIVATE SALE OF GOLD 21/05/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-06-2025 as shown below:

Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad, Telangana- 500 004, Ph.040-23322966:- 13326400013342,13326400011288,13326100098338,13326400011254,13326400013649,13326400013326,13326400011353,13326100098635,13326400014274,13326400009142,13326400010199,13326400014639,13326400006239,13326400003061,13326400013847,13326400014647. **Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana- 500 082, Ph. 04023357575 :-** 14736400054022,14736400046614,14736400049188,14736400050285,14736400047547,14736400046671,14736400049477,14736500014314,14736400052224,14736500013258,14736400043967,14736400051655,14736400035724,14736500013506,14736100166829,14736100168197,14736400046739,14736500013795,14736500013985,14736100167736,14736400046747,14736500013811,14736400039999,14736100167819,14736400050418,14736400034131,14736400038421,14736100169716,14736400050855,14736100169757,14736400042142,14736400053792,14736400052307,14736400040997,14736400050244,14736400052000,14736500013357,14736400053974,14736500014140,14736100169476,14736500013126,14736400049097,14736500018281,14736100169484,14736500013365,14736400028455,14736500014124,14736100169369,14736500013670,14736100170342,14736400042670.14736400051028,14736500014207.

Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no. 040-23115250:-
15556100284326,15556300174202,15556300191586,15556300199233,15556100284466,15556300174277,15556300191628,15556300200163,15556300074865,15556300176330,15556300191636,15556400036780,15556300110305,15556300177064,15556300191644,15556500007939,15556300121591,15556300177106,15556300191651,15556500008507,15556300123944,15556300177114,15556300191669,15556400034173,15556300138769,15556300177577,15556300191693,15556400035378,15556300140054,15556300178021,15556300191701,15556500008523,15556300140492,15556300178054,15556300191719,15556500008770,15556300140500,15556300179169,15556300191735,15556500008887,15556300143975,15556300180134,15556300191792,15556100285737,15556300144890,15556300181504,15556300191818,15556500009307,15556300147653,15556300181520,15556300191933,15556500007244,15556300152950,15556300182262,15556300192378,15556500007392,15556300167230,15556300182288,15556300194580,15556900005822,15556300167552,15556300182296,15556300194606,15556100288426,15556300167628,15556300182833,15556300194622,15556100287550,15556300167800,15556300185745,15556300194630,15556400035436,15556300167875,15556300185984,15556300194648,15556100287808,15556300168436,15556300186073,15556300194655,15556400035683,15556300169780,15556300186115,15556300194945,15556100286974,15556300169814,15556300186156,15556300194960,15556400037978,15556300169947,15556300186917,15556300194978,15556400038562,15556300171141,15556300187071,15556300194986,15556400036004,15556300171950,15556300187550,15556300195009,15556400039396,15556300171976,15556300187584,15556300195850,15556100289481,15556300172172,15556300187592,15556300195868,15556100289572,15556300172180,15556300188285,15556300197146,15556400039230,15556300173089,15556300188624,15556300197161,15556400039248,15556300173097,15556300188632,15556300197179,15556100286529,15556300173352,15556300189671,15556300197187,15556100288350,15556300173360,15556300190778,15556300197195,15556100286081,15556300174129,15556300190794,15556300197203,15556300174152,15556300191479,15556300197229,15556300174194,15556300191503,15556300197237.

Br. Hyderabad/Banjara Hills: 8-2-293/82/564/A-43, Ground Floor, Prasanthi Towers,Road No.92, Jubilee Hills, Hyderabad, Telangana- 500 096, Ph No. 040-41923022 :- 18436100091475,18436100091475,18436100091764,18436100091525,18436100091566,18436100091582,18436400013641,18436400014870,18436400014979,18436400015737.

Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District, Medchal Malkajgiri, Telangana- 500 072, Ph No. 040-23053075 :-
15696400031793,15695600000954,15696300510326,15696100635372,15696100630977,15696300510334,15696400040141,15696400040661,15696300510342,15696400032684,15696400032916,15696300510425,15696400032676,15696900005024,15696300159215,15696400025159,15696500010200,15696300160908,15696400032668,15696500010317,15696300160916,15696700013640,15696400039242,15696300244165,15696400038079,15696400043194,15696300309471,15696700014150,15696400043202,15696300309489,15696100639911,15696400043780,15696300309497,15696100640141,15696100636339,15696300309505,15696100631082,15696400043871,15696300339908,15695600000921,15696500013063,15696300403100,15696400043657,15696500009616,15696300403126,15696100628393,15696500009624,15696300405352,15696100629714,15696500010242,15696300405360,15696100623493,15696100636065,15696300407903,15696100633971,15696400043137,15696300437249,15696100633989,15696400041149,15696300437256,15696400043236,15696400038590,15696300437264,15696400039267,15695600000947,15696300437272,15696400039523,15696100634615,15696300437280,15696100632528,15696500011059,15696300437298,15696900004563,15696500009426,15696300437306,15696100634961,15696500014657,15696300477237,15696300458484,15696500013550,15696300479373,15696300513924,15696400041032,15696300479399,15696300495940,15696400041081,15696300479407,15696300512314,15696400041131,15696300479431,15696300512330,15696500009939,15696300479464,15696300458500,15696500010234,15696300479472,15696300517479,15696500016660,15696300479498,15696300465851,15696100629987,15696300479506,15696300480793,15696700013244,15696300479639,15696300494265,15696500009061,15696300480025,15696300465885,15696100632080,15696300480041,15696300458476,15696500008782,15696300480058,15696300519574,15696500009087,15696300480066,15696300462932,15696400037584,15696300484720,15696300505441,15696500008741,15696300347224,15696300458443,15696500010044,15696300494232,15696300492095,15696500010309,15696300506878,15696300517552,15696500012503,15696300506837,15696300484886,15696500012628,15696300513080,15696300467253,15696500013295,15696300505375,15696300517529,15696400037485,15696300472287,15696300514013,15696400037428,15696300465778,15696300494851,15696400030134,15696300505391,15696300465869,15696500008873,15696300505458,15696300487236,15696500009095,15696300506811,15696300494208,15696300514039,15696300487426,15696300471420,15696300515135,15696300470505,15696300519558,15696300497094,15696300496955,15696300471438,15696300465844,15696300467295,15696300494844,15696300470455,15696300462916,15696300512405,15696300509328,15696300496948,15696300470398,15696300494257,15696300501432,15696300496914,15696300487327,15696300493937,15696300506761,15696300509393,15696300509336,15696300517511,15696300465752,15696300470372,15696300513114,15696300493945,15696300496930,15696300512371,15696300517602,15696300494158,15696300494836,15696300492004,15696300458559,15696300462908,15696300480835,15696300465794,15696300484969,15696300517370,15696300517412,15696300462940,15696300492061,15696300494166,15696300458542,15696300492111,15696300470489,15696300501457,15696300514047,15696300496922,15696300517487,15696300496963,15696300495916,15696300458567,15696300485768,15696300519517,15696300465703,15696300496310,15696300519483,15696300462874,15696300496328,15696300485008,15696300501481,15696300496336,15696300513098,15696300513460,15696300496344,15696300517362,15696300465836,15696100628906,15696300513452,15696300525522,15696100629839,15696300517388,15696300525514,15696100622958,15696300484977,15696300489349,15696100629961,15696300497003,15696300471511,15696300484894,15696300433040,15696300513478,15696300513122,15696300492012,15696300525498,15696300517446,15696300515127,15696300524111,15696300513403,15696300517503,15696300484837,15696300487269,15696300433099,15696300524079,15696300496906,15696300495924,15696300525480,15696300485750,15696300505334,15696300472279,15696300386842,15696300495957,15696300517495,15696300399456,15696300433032,15696300525506,15696300399522,15696300506829,15696300525373,15696300400981,15696300501465,15696300505383,15696300430558,15696300442876,15696300524103,15696300441118,15696300505342,15696300524061,15696300445283,15696300487483,15696300465653,15696300447420,15696300514922,15696300471453,15696300447446,15696300480827,15696300497086,15696300459953,15696300515101,15696300492038,15696300459995,15696300519525,15696300470380,15696300460019,15696300471487,15696300519475,15696300507280,15696300472303,15696300487251,15696300507322,15696300467279,15696300517537,15696300507348,15696300512397,15696300471461,15696300507371,15696300471495,15696300494828,15696300507397,15696300513411,15696300480777,15696300507421,15696300492079,15696300487335,15696300507447,15696300484878,15696300513981,15696300507454,15696300463021,15696300485016,15696300507470,15696300494174,15696300489364,15696300507504,15696300484944,15696300506779,15696300507546,15696300471529,15696300465745,15696300507629,15696300492053,15696300470414,15696300507660,15696300513429,15696300484993,15696300507744,15696300512348,15696300489323,15696300507801,15696300519541,15696300487293,15696300507843,15696300471479,15696300497011,15696300507850,15696300517453,15696300484852,15696100622925,15696300494190,15696300517461,15696300193933,15696300465760,15696300470430,15696300193941,15696300514898,15696300496989,15696300193958,15696300462973,15696300506795,15696300193974,15696400038681,15696300487319,15696300193982,15696400038707,15696300517354,15696300194899,15696400038749,15696300424254,15696300224910,15696100623329,15696300424270,15696300224928,15696400042881,15696300424296,15696300225339,15696400042162,15696300467451,15696300227764,15696400042907,15696300467469,15696300228325,15696400026967,15696300467477,15696300347174,15696400026959,15696300467485,15696300347208,15696400026272,15696300467501,15696300347216,15696400034151,15696300467519,15696300347281,15696400038780,15696300467527,15696300347307,15696300467543,15696300347315,15696300467550,15696300347323,15696300467568,15696300372982,15696300467576,15696300380910,15696300467584,15696300380928,15696300467600,15696300385745,15696300467618,15696300385901,15696300467626,15696300385943,15696300467634,15696300385950,15696300467642,15696300385968,15696300467659,15696300386057,15696300467667,15696300386065,15696300467675,15696300387386,15696300467683,15696300388012,15696300467691,15696300388020,15696300505631,15696300390885,15696300506720,15696300396478,15696300414875,15696300399639,15696300416839,15696300408836,15696300420625,15696300410477,15696300421714,15696300413323.

Bangalore 21-05-2025 Vice President & Zonal Head

దురుద్దేశంతోనే నోటీసులు

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరంపై విచారణ పేరుతో కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు.. కుతంత్రాలు చేసినా, అబద్ధాలు ఆడి దుష్ప్రచారాలు చేసినా తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక, పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నోటీసులు జారీ చేశారని ఆరోపించారు.

విచారణ పేరుతో నోటీసులా?

- కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యల్లో భాగమే: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, మే 21 (నమస్తే తెలంగాణ): ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేతను లక్ష్యంగా చేసుకొని విచారణ పేరుతో కాంగ్రెస్ సర్కారు ఇబ్బంది పెట్టాలని చూస్తే, తెలంగాణ మరోసారి మర్లబడటం ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై కుట్రలకు, కక్ష సాధింపు చర్యలకు తెరలేపిందని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే సీఎం రేవంత్ విచారణ పేరుతో నోటీసులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు.

పాలన చేతకాక నోటీసుల నాటకం

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాకనే నోటీసుల నాటకానికి తెరలేపిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి మహోన్నతమైన కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చిత్రీకరించి, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో కుట్రలకు పదునుపెట్టిందని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు రాక ముందు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో సుమారు 20 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు పంటలు సాగుచేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు రాగానే ఈ ఏడాది సాగు విస్తీర్ణం 73 వేల ఎకరాలకు పడిపోయిందని, అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం.. ఆకలితో అల్లాడే దుస్థితికి వచ్చిందని దుయ్యబట్టారు.

కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర

- కాంగ్రెస్‌వి డైవర్షన్ రాజకీయాలు: తాటికొండ రాజయ్య

జనగామ, మే 21 (నమస్తే తెలంగాణ): ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. కాళేశ్వరం కమిషన్ నోటీసుల పేరిట కేసీఆర్‌ను ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నదని మాజీ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య మండిపడ్డారు. ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌ను తక్కువ చేయాలన్న ప్రయత్నాలు అప్రజాస్వామికమని, తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

కాళేశ్వరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మే 21: తెలంగాణ రైతాంగానికి వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు ముగిసినప్పటికీ, మళ్లీ రెండు నెలలు పొడగించి కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు పంపడం కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఛేదిస్తూ అనుభవజ్ఞులైన నిపుణులు రూపొందించిన సమగ్ర నివేదికను బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలు, రైతాంగం ముందు ఉంచుతుందని తెలిపారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి చిల్లర చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతున్నదని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేసే కుట్రలో భాగంగానే దుష్ప్రచారానికి తెరలేపారని విమర్శించారు.

పథకం ప్రకారమే కాళేశ్వరంపై దాడి

రసమయి బాలకిషన్

మానకొండూర్, మే 21: రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు. గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌లోని ధవళేశ్వరం ప్రాజెక్టుకు తరలించడానికి కుట్ర జరుగుతున్నదని, అందుకే పథకం ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం దాడిచేస్తున్నదని విమర్శించారు. బుధవారం ఆయన మానకొండూర్‌లోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు మెప్పు కోసం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. నీటితో కళకళలాడాల్సిన కాళేశ్వరాన్ని ఎండబెట్టి ఇసుకను తోడేస్తున్నారని ధ్వజమెత్తారు.

కేసీఆర్‌ను బద్నాం చేసే కుట్ర: కోలేటి

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రపంచవ్యాప్తంగా కేసీఆర్‌కు కీర్తి రావడాన్ని జీర్ణించుకోలేకనే ఆయనను బద్నాం చేసే కుట్రలకు ప్రభుత్వం పాల్పడుతున్నదని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ విమర్శించారు. అందులో భాగమే కాళేశ్వరం కమిషన్ నోటీసులు అని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కక్ష సాధింపులకు మానవరూపం రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. ఎన్ని నోటీసులిచ్చి ఎంత బద్నాం చేద్దామనుకున్నా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన కేసీఆర్‌ను దూరంచేయడం ఎవరికీ సాధ్యం కాదని చెప్పారు.

రాజకీయ ప్రతీకారం

బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి కసర్ల

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం విచారణ పేరిట కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం రాజకీయ ప్రతీకార ధోరణికి నిదర్శనమని బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి కసర్ల పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషిచేసిన నాయకులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు.